# <u>పత్రికా ప్రకటన</u>

**తేది.14.06.2018.**

## <u>ట్రైన్‌లో పరిచయం చేసుకున్న ఒక వ్యక్తిని దారి దోపిడీకి పాల్పడిన నలుగురు నిందితులు అరెస్ట్ వారిలో ఒక బాల నేరస్థుడు</u>

### *వారి వద్ద నుండి రూ.30 వేలు విలువైన చోరీ సొత్తు స్వాధీనం*

నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు దొంగతనాలు నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు పాత నేరస్తులు, జైలు నుండి విడుదలైన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలు మరియు స్నాచింగ్‌కు పాల్పడే నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.14.06.2018న విజయవాడ సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు విజయవాడ, గవర్నర్‌పేట, రాజగోపాలా చారి వీధిలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో నలుగురు వ్యక్తులు కలసి ఫల్కనామా ఎక్స్‌ప్రెస్‌లో ఒక వ్యక్తిని పరిచయం ఏర్పరుచుకుని అతనిని నిర్మానుష ప్రాంతానికి తీసుకుని వెళ్ళి దోపిడీకి పాల్పడినట్లు వెల్లడి కావడంతో వారిని అరెస్ట్ చేసి, వారి నుండి రూ.30 వేలు విలువ చేసే నగదు మరియు రెండు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**<u>నిందితులన వివరాలు:</u>**

**1) విజయవాడ, భాను నగర్‌కు చెందిన పసుపులేటి ముత్తు స్వామి(20)  (పాత నేరస్థుడు)**
**2) విజయవాడ, మధురానగర్‌కు చెందిన వంగ యస్వంత్ రెడ్డి (19)**
**3) విజయవాడ, కొత్తపేటకు చెందిన కేసిరెడ్డి ప్రసాద్ (19)**
**మరియు విజయవాడ, సత్యన్నారాయణపురం, శ్రీనగర్ కాలనీకి చెందిన జువనైల్ నిందితుడు.**

విచారణలో...పై నలుగురు నిందితులు స్నేహితులు వీరు చెడు వ్యసనాలకు అలవాటు పడి తేలికగా డబ్బులు సంపాదించాలని ఈ క్రమంలో ది.02.06.2018వ తేది అర్థరాత్రి సమయంలో సికింద్రాబాద్ నుండి బయలు దేరిన ఫల్కనామా ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణం చేస్తు ఒడిస్సాకు చెందిన ఒక వ్యక్తిని పరిచయం చేసుకుని ఆ వ్యక్తితో ఈ ట్రైన్ ఆగిపోతుంది వేరే ట్రైన్‌లో వెళ్ళాలని ఆ వ్యక్తికి చెప్పి రాత్రి సుమారు 09.45 గంటల సమయంలో విజయవాడ రైల్వేస్టేషన్‌లోదిగి ఆ వ్యక్తితో ఇంగ్లీషు మరియు హిందీలో మాట్లాడుతూ అతనిని వినాయకగుడి దగ్గరగల వంతెన దాటిన తరువాత వున్న వి.ఎమ్.సి ఆఫీస్ ముందు ఉన్న కాళీ స్థలంలోకి ఆ వ్యక్తిని తీసుకుని వెళ్ళి అతనిని కొట్టి తన దగ్గర ఉన్నటువంటి రూ.30 వేలు నగదు మరియు రెండు సెల్‌ఫోన్‌లు లాక్కుని దోపిడీకి పాల్పడినారు.

ఈ క్రమంలో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసు వారికి పంపగా సి.సి.ఎస్ పోలీసులు అనుమానితులు మరియు పాత నేరస్తులపై నిఘా ఏర్పాటు చేసి సిసిఎస్ పోలీసు వారికి అందిన సమాచారం మేరకు ది.14.06.18న విజయవాడ, గవర్నర్‌పేట, రాజగోపాలా చారి వీధిలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి రూ.30 వేలు విలువ చేసే, నగదు మరియు రెండు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--